## కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం: మహేశ్ కుమార్ గౌడ్




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## కెసిఆర్‌కు రుణపడి ఉంటా: మాగంటి సునీత




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 271 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 27 సెప్టెంబర్ 2025


## తెలంగాణ డిజిపిగా శివధర్ రెడ్డి



**హైదరాబాద్, 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారిగా ఉన్నారు శివధర్ రెడ్డి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ఇంటలిజెన్స్ చీఫ్‌గా పనిచేస్తున్నారు. శివధర్ రెడ్డిని నియమిస్తూ ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అక్టోబర్ 1వ తేదీన తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు.



బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జిఓ జారీ

కమిటీ సిఫారసులను ఆమోదించిన ప్రభుత్వం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు

ఉన్నతాధికారులతో ఎన్నికల సంఘం భేటీ

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

**హైదరాబాద్,26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో బీసీలకు భారీగా రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ నెం.9ను శుక్రవారం విడుదల చేసింది. ఈ రిజర్వేషన్ల ఆధారంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. శనివారం ఉదయం ముఖ్య కార్యదర్శి, డీజీపీ, ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్, భద్రతా ఏర్పాట్లపై చర్చించనున్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బుసాని వెంకటేశ్వరరావు కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ సర్వే ఆధారంగా 42% రిజర్వేషన్లు నిర్ణయించబడ్డాయి. ఆర్టికల్స్ 40, 243%ఱ, 243%తో పాటు డైరెక్టివ్ ప్రిన్సిపిల్స్ ప్రకారం ఈ రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇప్పటికే అసెంబ్లీలో ఈ బిల్లుకు ఆమోదం పొందింది. ఈ చట్టం ప్రకారం అమలులోకి రాబోయే ఈ రిజర్వేషన్లతో తెలంగాణ దేశంలోనే తొలిసారి బీసీలకు పల్లె, పట్టణ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా నిలిచింది. ఈ నిర్ణయంతో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం మిగతా2లో...



## బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

### ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు మిగతా2లో...

# బీహార్‌లో ఎన్నికల తాయిలం

● ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు ● మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం



**న్యూఢిల్లీ/పాట్నా,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం మిగతా2లో...



## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

### ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్

### భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

**వాషింగ్టన్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు మిగతా2లో...

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

●కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ ●ప్రీమియం లేకుండా బీమా కవరేజ్●ఎక్స్-గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు●కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న కీలక పరిశ్రమల వృద్ధి వేగం పుంజుకుంది. గత కొన్ని నెలలుగా, బొగ్గు రంగం ఉత్పత్తి, సామర్థ్యంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. అంతేకాకుండా, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే బొగ్గు పరిశ్రమలోని ప్రతి సభ్యుని సంక్షేమం ప్రధాన ప్రాధాన్యతగా ఉండేలా చూసుకోవడానికి అవిశ్రాంతంగా కృషి చేసింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దార్శనిక మార్గదర్శకత్వంలో కీలక మైలురాళ్లను సాధించామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ప్రతి కార్మికుడి సహకారాన్ని గౌరవించాలని కేంద్ర ప్రభుత్వ నిబద్ధతతో ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇందుకు అనుగుణంగా, కోల్ ఇండియా లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లోని కార్మికులకు పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ ఆమోదించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. ప్రతి కార్మికుడు వారి అంకితభావం, అవిశ్రాంత కృషికి బహుమతిగా రూ. 1,03,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఉద్యోగులకు బీమా కవర్ రూ. 1 కోటి వరకు గణనీయంగా పెంపు. ఇది కుటుంబాలకు బలమైన ఆర్థిక భద్రతను అందిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన పని లేదు.మొదటిసారిగా, శాశ్వత ఉద్యోగులు కాని వారికి బీమా కవర్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఇది సమగ్ర సంక్షేమం వైపు ఒక సమగ్ర అడుగును సూచిస్తుంది. ఉద్యోగులు ఎటువంటి బీమా ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.కోల్ ఇండియా లిమిటెడ్ , మిగతా2లో...




## చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సిఎం నివాళి

## రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

● రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు




## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

### సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో మిగతా2లో...

## రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

● అప్రమత్తం అయిన ప్రభుత్వం ● అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్



**హైదరాబాద్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.భారీ వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి గారు శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వ మిగతా2లో...

# బీహార్‌లో ఎన్నికల తాయిలం

(మొదటి పేజీ తరువాయి)

పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

వర్తించవని పేర్కొన్నారు.అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# రాహుల్ అమెరికా వ్యాఖ్యల దుమారం

**● రివిజన్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు**

**అలహాబాద్,26(పిసిడబ్ల్యూ న్యూస్):** సిక్కుల గురించి వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. ఈ కేసులో రివిజన్ పిటిషన్ స్వీకరించిన వారణాసి స్పెషల్ కోర్టు ఉత్వర్తులను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఈ కేసులో విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రాహుల్ 2024లో అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు అప్పట్లో వివాదాస్పదం అయ్యాయి. భారతదేశంలోని సిక్కులు తలపాగాలు లేదా కారా ధరించడానికి అనుమతి లేదని, గురుద్వారాలలోకి ప్రవేశించడానికి కూడా అనుమతి లేదని ఆయన చేసిన వ్యాఖ్యలపై పిటిషన్ దాఖలైంది. సిక్కులకే కాకుండా ఇండియాలో అన్ని మతాల ప్రజలకు స్వేచ్ఛగా తమ మతాన్ని అనుసరించే అవకాశం లేదని ఆయన వర్జీనియాలో ఓ మీటింగ్ సందర్భంగా అన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై 2024 నవంబర్ 28న దాఖలైన పిటిషన్‌ను ప్రత్యేక కోర్టు (ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు) విచారణ తర్వాత కొట్టివేసింది. దీంతో నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి వారణాసి సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రివిజన్ పిటిషన్ ను స్వీకరించేందుకు 2025 జూలై 21 స్పెషల్ కోర్టు అంగీకరించింది. స్పెషల్ కోర్టు ఉత్తర్వులను రాహుల్ అలహాబాద్ హైకోర్టులో సవాలు చేశారు. ఇరువైపుల వాదనలు విన్న తర్వాత సెప్టెంబర్ 3న తీర్పును రిజర్వ్ చేసింది కోర్టు. లే-టె-స్టుగా రాహుల్ పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు రిజెక్ట్ చేయడంతో ఆయనపై విచారణ వేగవంతం కానుంది.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

# చాకలి ఐలమ్మ, మన్మోమన్‌లకు సిఎం నివాళి

**హైదరాబాద్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. ఆమె పోరాటం తెలంగాణ ఉద్యమానికి స్ఫూరతి అని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. అలాగే దివంగత ప్రధాని మన్మోహన్‌కు సిఎం నివాళి అర్పించారు. ఆయన జయంతి సందర్భంగా మన్మోహన్‌ను తలచుకున్నారు. ఆర్థికవేత్తగా, సంస్కర్తగా మన్మోహన్ సేవలు చిరస్మరణీయమని అన్నారు.

# జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది.

# కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం: మహేశ్ కుమార్ గౌడ్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

గణనీయంగా పెరగనుంది. రాబోయే ఎన్నికల్లో స్థానిక సంస్థల్లో బీసీ వర్గాల ప్రాధాన్యం మరింత బలపడనుంది. అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మార్చి 18, 2025న BC కోటాను 42%కు పెంచే బిల్లులు ఆమోదించారు. ఆగస్టు 31న మరో రెండు బిల్లులు ఆమోదించి, %ాజ, ాు, దీజ%లకు 50% మించి రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. కానీ అవి పెండింగ్ లో ఉన్నాయి. డెడికేటెడ్ %దీజ% కమిషన్ నివేదిక, కుల సర్వే ఆధారంగా 42% BC కోటా నిర్ణయించారు. ఈ కోటాలో మహిళలకు 50% సబ్-కోటా కూడా ఉంటుంది. జిల్లా కలెక్టర్లు రిజర్వేషన్ మ్యాట్రిక్స్‌ను సీల్డ్ కవర్లలో పంచాయతీ రాజ్ విభాగానికి సమర్పించారు. ఈ మ్యాట్రిక్స్ ప్రకారం, గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్తులు , జిల్లా పరిషత్తులు లో కోటాలు నిర్ణయిస్తారు. జీవో విడుదలైనందున వెంటనే పంచాయతీ రాజ్ విభాగానికు సిఫార్సు చేస్తుంది. ఒకటి లేదా రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఎన్నికలు దశలవారీగా జరుగుతాయి. మొదటి దశలో జిల్లా పరిషత్తులు చైర్మన్‌లు (31), జెడ్పీటీసీలు లు (566), ఎంపీపీ ప్రెసిడెంట్లు (566), ఎంపిటీసీలు(5,773) ఎన్నికలు. రెండో దశలో గ్రామ పంచాయతీలు (13,000ం) జరుగుతాయి. అయితే ఈ జీవో చెల్లుబాటుపై సందేహాలు ఉన్నాయి. సెప్టెంబర్ 24న తెలంగాణ హైకోర్టు, 42% బీసీ కోటాపై పిటిషన్‌ను తిరస్కరించింది. "జీవోజారీ కాలేదు, తొందరపడి పిటిషన్ వేశారు" అని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇప్పుడు జీవో జారీ అయినందుకు సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా ఉందని కోర్టులో పిటిషన్లు దాఖలయ్యే అవకాశం ఉంది.

# కోల్ ఇండియా కార్మికులకు లక్ష

(మొదటి పేజీ తరువాయి)

దాని అనుబంధ సంస్థలలో, కార్మికుడి వరకు, సమానత్వం, ఐక్యత, కోల్ పరివార్ ఒక గుర్తింపును సూచిస్తూ యూనిఫాం డ్రెస్ కోడ్ పరిచయం. ఎక్స్-గ్రేషియా పరిహారాన్ని రూ. 15 లక్షల నుండి రూ. 25 లక్షలకు పెంచారు. ఇది కష్ట సమయాల్లో కుటుంబాలను ఆదుకోవాలనే నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. పండుగ సీజన్ ప్రారంభంలో వస్తున్న ఈ ప్రకటన, ప్రతి కార్మికుడి గౌరవం, సంక్షేమంతో అభివృద్ధి ముడిపడి ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇది కేవలం ఆర్థిక బహుమతి మాత్రమే కాదు, దేశానికి ఇంధనంగా నిలిచే బొగ్గు పరివార్‌కు గుర్తింపు, కృతజ్ఞత, సాధికారత సందేశమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వం, విధానాలలో ప్రజలను హృదయంలో ఉంచడానికి మార్గనిర్దేశం చేసింది. పనితీరులో దృఢంగా ఉండటమే కాకుండా కరుణ స్ఫూర్తితో కూడిన రంగాన్ని నిర్మించడానికి మోదీ దిశానిర్దేశం స్ఫూర్తినిస్తుందని కేంద్ర మంత్రి అన్నారు. భారతదేశ బలం దాని కార్మికుల ఐక్యత, దాని దృక్పథంలోని స్పష్టతలో ఉందని బొగ్గు పరివార్ కలిసి నిరూపించింది. మన సోదరభావంలోని ప్రతి సభ్యునికి కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి, బలమైన, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించడానికి కృషి చేస్తూనే ఉంటామన్నారుప్రధాని మోదీ చెప్పినట్లుగా, "సంస్కరణ, పనితీరు, పరివర్తన అనే మంత్రం ద్వారా మార్గనిర్దేశం చేసిన భారతదేశం ఇప్పుడు ప్రపంచాన్ని నెమ్మదిగా వృద్ధి పట్టు నుండి విముక్తి పొందేలా సహాయపడే స్థితిలో ఉంది." ఈ మాటలు బొగ్గు రంగం పురోగతి, సంక్షేమం రెండింటికీ మూల స్తంభంగా ఉండేలా చూసుకుంటూ, నూతన దృఢ సంకల్పంతో ముందుకు సాగడానికి మనకు స్ఫూర్తినిస్తాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి భారీ వర్షం హెచ్చరిక

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో -టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఇరిగేషన్, రవాణా, విద్యుత్, హైడ్రా, జీహెచ్ఎంసీ, రెవెన్యూ విభాగాలు సమన్వయంతో పనిచేసి జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణలో అతిపెద్ద పండుగైన దసరాకు ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచి ప్రజలు సొంత గ్రామాలకు వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కురిసిన అతిభారీ వర్షాల వల్ల మూసీ నదిలోకి భారీ వరద వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టు-కొని మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైనచోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయం సమీపంలోని లోతట్టు- ప్రాంతాల్లో నివసిస్తున్న 55 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు- వెల్లడించారు. మూసీ నదిలో నీటి ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణలోనే ఉండాలని సూచించారు. ముఖ్యంగా హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలకు భారీ వరద వస్తున్నందున ముందు జాగ్రత్త చర్యగా వస్తున్న వరదను అంచనా వేసి అంతే పరిమాణంలో ఈ రెండు జలాశయాల నుంచి దిగువకు నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రెండు జలాశయాల నుంచి నీటిని విడుదల చేసే సమయంలో లోతట్టు- ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైతే షెల్టర్ హోమ్‌లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రంలో చెరువులు, కుంటలు పూర్తి స్థాయిలో నిండాయని, రాబోయే వర్షాల వల్ల చెరువులు, కుంటలకు గండ్లు పడకుండా నీటిపారుదల శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే లో-లెవెల్ కాజ్‌వేలు వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీస్ బందోబస్తును ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. జలాశయాలు, జల వనరుల వద్ద సెల్ఫీలు దిగకుండా యువతను నివారించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు రెస్క్యూ ఆపరేషన్ టీ-మ్‌లను, అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు.

# పర్యాటక అభివృద్ధిపై ప్రభుత్వ దృష్టి

**● నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్**

**● హాజరుకానున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,26(పిసిడబ్ల్యూ న్యూస్):** పర్యాటక రంగం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ శనివారం జరుగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో నేడు ప్రారంభించనుంది. అలాగే, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు- చేయనుంది. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల - శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితో పాటు- సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

# రేవంత్ వైఖరి వల్లనే ఎల్ అండ్ టి నిష్క్రమణ

**● మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** సిఎం వైఖరి వల్నే ఎల్ అండ్ టి మెట్రోను వదులుకుందని కెటిఆర్ అన్నారు. అనేక కష్టాలు ఎదుర్కొని ఎల్ అండ్ టీ .. మెట్రోను నడిపింది. దాని నిష్క్రమణ రాష్ట్ర ప్రభుత్వానికి మాయని మచ్చ. పెట్టుబడిదారులను సాక్షాత్తూ ముఖ్యమంత్రే బెదిరిస్తున్నారు. నియంతలా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ మెట్రోకు మంచి డిమాండ్ ఉండేదని, తాము దిగిపోయే నాటికి దేశంలోనే రెండో అతిపెద్ద వ్యవస్థగా ఉందని కేటీఆర్ అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే ఎయిర్‌పోర్టు మెట్రోకు కూడా శంకుస్థాపన చేసినట్లు- చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో వైఎస్ఆర్ ఓఆర్ఆర్ నిర్మించినప్పుడు ఒక మంచి పని చేశారని, రోడ్డు పక్కన కొంత భూమిని అదనంగా వదిలారని చెప్పారు. 400 కి.మీ మేర మెట్రో విస్తరణకు కేసీఆర్ ప్రణాళికలు రచించారు. దశలవారీగా మెట్రో విస్తరణకు గతంలో కేబినెట్ ఆమోదం తెలిపింది. అధికారంలోకి రాగానే రేవంత్‌రెడ్డి అనాలోచితంగా ఎయిర్‌పోర్టు మెట్రోను రద్దు చేశారు. ఆయన తలచుకుంటే ఇప్పటికే ఎయిర్‌పోర్టు మెట్రో పూర్తయ్యేది. భూసేకరణ ఇబ్బంది కూడా లేదు. ఎయిర్‌పోర్టు మెట్రో కొనసాగించాలని ఎల్ అండ్ టీ- కోరింది. అందుకు రేవంత్‌రెడ్డి ఒప్పుకోలేదు. అప్పటి నుంచే సీఎం, ఎల్ అండ్ టీ- మధ్య గొడవ మొదలైంది. రేవంత్‌రెడ్డి వల్ల ఆ సంస్థ చాలా ఇబ్బంది పడింది. ఆయన వైఖరి వల్లే ఆ సంస్థ వెళ్లిపోతోంది.




# కెసిఆర్‌కు రుణపడి ఉంటా: మాగంటి సునీత

**హైదరాబాద్,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీతను గులాబీ బాస్ కేసీఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎవరైనా టికెట్ ఆశించవచ్చని... కానీ తనమీద నమ్మకంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన అభివృద్ధే తనను జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ- చేయాల్సి వస్తోందని ఎప్పుడూ అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు మాగంటి సునీత. తన భర్త మాగంటి గోపీనాథ్ పోటీ- చేసినప్పుడు బ్యాగ్రౌండ్ వర్క్ చేశానే తప్పా... బయటకు రాలేదని చెప్పుకొచ్చారు. తన భర్త గోపీనాథ్ మరణాన్ని ఇప్పటికీ జూబ్లీహిల్స్ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ప్రజలకు గోపీనాథ్ పెద్ద కొడుకుగా ఎప్పుడూ అందుబాటు-లో ఉండేవారని స్పష్టం చేశారు. పార్టీలో అందర్నీ కలుపుతూ ముందుకు వెళ్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకత్వం మద్దతుతోనే ఇక్కడి వరకూ వచ్చానని క్లారిటీ- ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను తన భర్త గోపీనాథ్ పటిష్టంగా తయారు చేశారని మాగంటి సునీత పేర్కొన్నారు.

# కొడంగల్‌లో శ్మశాన వాటికలు: అషుర్ ఖానా కూల్చివేతపై తీవ్ర ఖండన



**వరంగల్, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గమైన కొడంగల్‌లో ఇటీవల జరిగిన ఘటన మైనారిటీ వర్గాలలో తీవ్ర ఆందోళనకు కారణమైంది. రోడ్ వెండింగ్ పేరుతో మూడు శ్మశానవాటికలు మరియు ఒక అషుర్ ఖానా కూల్చివేయబడటం స్థానిక ప్రజలను, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ సంఘటనపై వరంగల్ జమియత్ ఉలేమా మండలిగా స్పందిస్తూ, మైనారిటీ సమాజం మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలు అసహ్యకరమని ఖండించింది. ప్రభుత్వం వెంటనే దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో మతపరమైన స్థలాలపై దాడులు జరగకుండా తగిన భరోసా కల్పించాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా జమియత్ ఉలేమా వరంగల్ అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అయూబ్ సాహబ్ ఖాస్మీ, ప్రధాన కార్యదర్శి మౌలానా ముహమ్మద్ మునావర్ హుస్సేన్ ఖాస్మీ, నగర ప్రధాన కార్యదర్శి హాఫిజ్ , ఖారీ అబ్దుల్ ముఖీత్, కోశాధికారి మౌలానా ముహమ్మద్ మంజూర్ అహ్మద్ ఖాస్మీ తదితరులు పాల్గొని తమ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అలాగే బిఆర్ఎస్ నాయకుడు ముహమ్మద్ నయీమ్ సాహబ్ కూడా స్పందిస్తూ, "శ్మశానవాటికలు మరియు మతపరమైన ప్రదేశాలను కూల్చివేయడం తీవ్ర నేరం. ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ సహించలేం. మైనారిటీ సమాజానికి తక్షణ న్యాయం అందించాలి" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ గతంలో మైనారిటీ వర్గాల మనోభావాలను గౌరవిస్తామని చెప్పినప్పటికీ, ప్రస్తుత పాలనలో ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతు న్నాయి. ఇది ముస్లింలలో నిరాశను కలిగిస్తోందని పండితులు మరియు స్థానిక నాయకులు వ్యాఖ్యానిం చారు. జమియత్ ఉలేమా వరంగల్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి, "మతపరమైన స్థలాలను కాపాడటమే కాకుండా, నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అని గట్టిగా డిమాండ్ చేసింది.

# విప్లవ దృవతార చిట్యాల ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

● బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల (చాకలి) ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకమని ,విప్లవదృవతారగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచియుం టుందని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శుక్రవారం వరంగల్ కెయల్ మహేంద్ర నగర్ లో 130 వ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన వెంకట్రాములు ప్రసంగిస్తూ నిజాం నిరంకుశ రాచరిక పాలనకు దొరల భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెగించి కొట్లాడిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అనికొనియడారు. దొరా నీబాంచన్ కాల్మొక్కుతా అనే పరిస్థితులలో రైతు కూలీలలను చైతన్యపరిచి బంధూకు చేతబట్టి దొరతనానికి వ్యతిరేకంగా దున్నే వాడికి భూమికోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. జమీందారులు చిత్రహింసల పాలు చేసినమొక్కవోని ధైర్యంతో వీరనారిగా ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. భూస్వాముల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచిన ఆమె వీరోచిత పోరాటం నేటికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలోకుల వివక్ష దోపిడి ఆర్థిక అసమానతలు సకల రుగ్మతలకు వ్యతిరేకంగా బలహీనవర్గాల ప్రజలంతా ఐక్యమై సమ సమాజ నిర్మాణం కోసం పోరాడడమే ఐలమ్మకు నివాళులు అర్పించినట్టు కాగలదన్నారు. అందుకు ప్రతిన బూనాలని వెంకట్రాములు పిలుపు నిచ్చారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు పరికిరాల రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ వరంగల్ మండల కార్యదర్శి గుండె బద్రి, సహాయ కార్యదర్శి జన్ను రవి, ఎండి కాశీం , అక్బర్, మహేష్, హైదర్ ,హైముద్ పాషా , స్వరూప, సంధ్య, సర్దర్ బి ,అఖిల్ పాల్గొన్నారు.

# భూమి కోసం... భుక్తి కోసం... విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ








● చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**ములుగు సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా, ఏటూరునాగారం మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధైర్యవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ అనాదిగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన మహనీయురాలని అన్నారు. నిజాం పాలనలో విస్నూరు దేశ్‌ముఖ్ దోపిడీకి వ్యతిరేకంగా ఐలమ్మ సాయుధ పోరాటం చేపట్టి, గుండాల అణచివేతకు ఎదురు తిరిగిన మొదటి మహిళగా చరిత్రలో నిలిచారని గుర్తుచేశారు. ఐలమ్మ సాగు చేసిన పొలాన్ని తన పేరున రాయించుకునేందుకు దేశ్‌ముఖ్ ప్రయత్నించగా, కమ్యూనిస్టులతో చేతులు కలిపి ఆ పొలాన్ని రక్షించుకున్న గొప్ప స్ఫూర్తిదాయక ఘట్టం తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అయిందన్నారు. ఆమె ధైర్యం, తెగువతో దేశ్‌ముఖులు, రజాకార్ల గుండెల్లో భయం పుట్టిందని, ఆమె స్ఫూర్తితోనే మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు గారు తెలంగాణ సాధించారని, ప్రస్తుతం పరిపాలనలో ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ఐలమ్మ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నందుకు మాజీ సీఎం కెసిఆర్ గారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. "మనందరం ఐకమత్యంగా నిలిచి చాకలి ఐలమ్మ గారి ఆశయాలను సాకారం చేయాలి" అని పిలుపునిచ్చారు. తరువాత చాకలి ఐలమ్మ విగ్రహానికి భూమి పూజ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు దేశ ప్రజల ఓట్లను దొంగలించడం ఆపండి

యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల - జెమిని





**పరకాల, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్ సభ ప్రతిపక్ష అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిజెపి ఈ,సి చీకటి ఒప్పందాన్ని బట్టబయలు చేసే ఓటు చోరీ అంశంలో కార్యక్రమంలో భాగంగాయూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు కె,ఆర్ దిలీప్ రాజ్‌ల ఆదేశానుసారం పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు 56వ బూత్ లో డోర్ టు డోర్ ఓటర్ లిస్టును పరిశీలించి బిజెపి ఈ,సి కుమ్మక్కై చేస్తున్న ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల- జెమినిజిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్‌ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు అనంతరావు,రమేష్, బొచ్చు సంపత్, దశకోటి, బొచ్చు కవిత, కిషోర్,విజయ తదితరులు పాల్గొన్నారు.

# రౌతు రమేష్‌కు ఘన సన్మానం



**హన్మకొండ సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యు న్యూస్):** ఇటీవల విద్యుత్ ఉద్యోగిగా పదవీ విరమణ చేసిన దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ ను శుక్రవారం మిత్ర మండలి వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యం లో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఐజేయు జాతీయ నేత, ఉదయం మిత్ర మండలి వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు దాసరి కృష్ణారెడ్డి, కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కన్నా పరశురాములు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఉదయం దిన పత్రికలో విలేకరి రౌతు రమేష్ కుమార్ ఎన్నో స్ఫూర్తి దాయకమైన వార్తలు రాసి, ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని, నిరంతరం ప్రజా సమస్యల పై ఆయన కలం పోరాడిందని కొనియాడారు. ఓ వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు దళిత బహుజనల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా రౌతు రమేష్ కుమార్ ప్రజల్లో ఉండాలని వారు కోరారు.



# నేరెడ్ మెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్రతుకమ్మ సంబరాలు

**హన్మకొండ సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యు న్యూస్):** నేరెడ్ మెట్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వైద్య ఆరోగ్య శాఖ మహిళలు బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి వేడుకలకు మేడ్చల్ జిల్లా మాజీ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ శోభ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ సుష్మ, డాక్టర్ మాధురి, సి. హెచ్.ఓ. రాము, హెడ్ నర్స్ ట్రెస్సా ,పి. హెచ్.ఎన్. జానకమ్మ హెల్త్ సూపర్వైజర్ లు, నిర్మల, కేజియా, నర్సింగ్ ఆఫీసర్లు, రేణుక, కవిత, స్వాతి, ఏఎన్ఎం లు మంగ, పవిత్ర, స్వప్న, ప్రేమలత, శ్రీదేవి, చంద్రకళ, నూకేశ్వరి, లక్ష్మి, సుగుణ, ఫార్మాసిస్టు కవిత, ల్యాబ్ టెక్నిషియన్ అపర్ణ, అకౌంటెంట్ మేఘన, ఎన్ హెచ్.ఎం ఉద్యోగులు హేమలత, సరిత, లక్ష్మీ, సపోర్టింగ్ స్టాఫ్ భూలక్ష్మి యు.పీ.హెచ్.సి.వినాయక నగర్ సిబ్బంది, ఆశావర్కర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా మహానామ గోవిందు





**హనుమకొండ, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా హనుమకొండ నగరానికి చెందిన మహానామ గోవిందు ను నియమిస్తున్నట్లు హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహానామ గోవిందు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ దళిత రత్న నత్తి కోర్నెల్, రాష్ట్ర కార్యదర్శి దబ్బేడ రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ తీసుకునే కార్యక్రమంలో పూర్తిస్థాయిలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తానని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తానని ఆయన అన్నారు.

# సిపిఎం పార్టీలో యువకులు చేరిక

- మాజీ సర్పంచ్ ముంజల సాయిలు ఆధ్వర్యంలో...






**ఖానాపూర్ సెప్టెంబర్ 26,(పీసీ డబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ మండల అశోక్ నగర్ గ్రామంలో సిపిఎం పార్టీ విధానాలు నచ్చి గ్రామానికి సంబంధించిన కొంతమంది యువకులు జీనుకల సారంగం , వంశీ, మొక్కా వినోద్ ,పిడుగు శివ, సుంకరబోయిన రవి, శేఖర్, పిడుగు విజయ్, బొంతల ప్రశాంత్, కాలేబోయిన రాజేష్, ముఖేష్ ,తోట అనిల్, మొద్దు సతీష్,15 మంది యువకులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మంజాల సాయిలు ఆధ్వర్యంలో పార్టీ విధానాలు నచ్చి చేరడంజరిగింది అన్నారు. ఈ కార్యక్రమలో పిండి రాములు ,ముంజల రమేష్, పిండి ఉమేష్ ,ముంజల రవి,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**రామన్నపేట సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర రజక సంఘం కమిటీ సభ్యులు ఆనగంటి స్వామి జిల్లా రజక సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య మండల కమిటీ సభ్యులు ఫోన్న ఉప్పలయ్య నడిగోటి రమేష్ పట్టణ అధ్యక్షులు మాంద్ర లింగయ్య వివిధగ్రామాల రజక సంఘాల అధ్యక్షులు నడిగోటి పాండు పొట్ల చెరువు శంకరయ్య గుండెపురి యాదయ్య ఎలిమినేటి యాదయ్య పొట్లచెరు నాగయ్య దామనూరి నరసింహ పాల్గొన్నారు

# ములుగు జిల్లా బిక్కుబిక్కుమంటున్న 3 గ్రామాలు!





**ములుగు, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఏటూరునాగారం మండలంలోని 3 గ్రామాలైన మల్యాల, కొండాయి, గోవిందరాజు కాలనీ పరిస్థితి అంధకారంగా మారింది. దొడ్ల వద్ద జంపన్నవాగు పొంగడంతో పడవ కూడా నడిపే పరిస్థితి లేకపోవడంతో రవాణా నిలిచిపోయింది. కొండాయి-ఊరట్టం మధ్య కొండ్రేడు వాగు పొంగడంతో పాటు 3 చోట్ల భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీంతో రెండు వైపులా రవాణా స్తంభించడంతో దిక్కుతోచని స్థితిలో 3 గ్రామాలు బిక్కుబిక్కుమంటున్నాయి

## వాసవి క్లబ్ కపుల్స్ కరీంనగర్ ఆధ్వర్యంలో
# బిజెపి స్టేట్ ట్రెజర్‌కు ఘన సన్మానం



గంగాధర సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా కరీంనగర్ పట్టణంలోబీజేపీ రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి కరీంనగర్ కు విచ్చేసిన దేవకీ వాసు దేవ్ రావు కి శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయం లో శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేయడం జరిగింది ఇందులో కరీంనగర్ వైశ్య బీజేపీ మరియు వైశ్యసంఘ నాయకులు వారిలో కన్న కృష్ణ, వాసవి మాత టెంపుల్ చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ సుద్దాల వెంకటేష్ జనరల్ సెక్రటరీ వాసవి క్లబ్ కాపుల్స్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జిల్లా జగదీష్ ట్రెజరర్ బండ అజయ్ రామ్ బరోసా స్వాంచంద సేవా సమస్త అధ్యక్షుడు ఎ నాగ రాజు కొలిపాక శ్రీనివాస్, కాచం రాజేశ్వర్, నవీన్,రాచమళ్ళ భద్రయ్య, నాగరాజు, వేణు,జీడిగే సాయి, బోడ్ల శ్రీ రాములు, లక్ష్మణ్,, పైడ రవి తదితరులు పాల్గొన్నారు. టెంపుల్ రావాలని పిలవగానే సాయంకాలం దుబాయ్ కి వెళ్లే బిజీ షెడ్యూల్లో కూడా మనకు రావాలి అనగానే సమయం ఇచ్చిన ందుకు ధన్యవాదములు.

# విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర



గంగాధర సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్):కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ చౌరస్తాలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సోదరుడు పాదయాత్ర పుష్పగిరి విశ్వనాథులు పాదయాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులోని ఎల్బీనగర్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలో గల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గారి మఠం వరకు 450 కిలోమీటర్లు పాదయాత్ర 2025 జూలై 6 నుండి 2025 జూలై 27 వరకు కొనసాగును.పదిమంది సభ్యులతో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలని అన్నారు. విశ్వబ్రాహ్మణులకు పురోహితులకు దేవాలయాల్లో అవకాశం కల్పించాలి. విశ్వకర్మ మహిళల సాధికారికై 10 లక్షలు వడ్డీ లేని రుణాలు అందించాలి. ప్రభుత్వ ప్రభుత్వాలు స్థానికులకు కట్టే కోత మిషన్ల లైసెన్సులు ఇవ్వకుండా బడా పరిశ్రమ వ్యక్తులకు అమ్ముకుంటున్నారు అలా కాకుండా స్థానిక విశ్వబ్రాహ్మణ వడ్రంగం వృత్తుల దారులకు ఇవ్వాలి.కంచరం వృత్తిదారుల కోసం ఇత్తడి రాగి అల్యూమినియం పనుల్ని ఇండస్ట్రీ గా గుర్తించి తగిన ప్రోత్సాహకాలు అందించాలి. ఐక్య సంఘం అధ్యక్షులు పాములపర్తి రవీంద్ర చారి, మనుమయ సంఘం అధ్యక్షులు కొత్తపెల్లి సత్యనారాయణ,సభ్యులు పాములపర్తి రామస్వామి కొత్తపెల్లి దయాసాగర్, బిక్షపతి, వెంకటస్వామి, లచ్చయ్య, నాగరాజు,గోపాలస్వామి,గోపి, వెంకటరమణ,రాజయ్య,రమేష్ ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తి నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమం



వెల్గటూర్, సెప్టెంబర్ 27 (పిసిడబ్ల్యూ న్యూస్): జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రము ప్రభుత్వ వైద్య శాల లో స్వశక్తి నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కేంద్ర ప్రభుత్వ పథకం సెప్టెంబర్ 7న మొదలై అక్టోబర్ రెండో తేదీన ముగుస్తున్న కార్యక్రమములో భాగంగా జిల్లా చర్మ వైద్య నిపుణులు, డాక్టర్ మణిదీప్, వెల్గటూర్ ప్రభుత్వ వైద్యాధికారి తేజస్విని తో కలిసి ప్రభుత్వ వైద్య నిపుణులు సాయి సుధా, డాక్టర్ శ్రీనిధి ప్రత్యేక క్యాంపులో దాదాపు స్త్రీలు పురుషులు మరియు పాఠశాలలకు సెలవులు కావడంతో అంగన్వాడీలు ఆశా వర్కర్లు గ్రామాలకు సంబంధించిన చిన్నపిల్లలకు 220 మంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు రాసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లాకు సంబంధించిన అన్ని వైద్యులతో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని ప్రభుత్వ ఆదేశానుసారము ఈ కార్యక్రమంలో పాల్గొన్నమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జగన్నాథం తిరుపతి శ్రీనివాస్ రవి మమత ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అంగన్వాడీలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ

**- నిజాంపాలనలో మహిళలు, బహుజనులు ఎదుర్కొన్న వివక్షపై తిరుగుబావుటా**

**- చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**







కరీంనగర్,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్): తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ఈరోజు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు."చాకలి ఐలమ్మ పోరాటం భూమి కోసమే కాదు. నిజాం పాలనలో మహిళలు, రైతులు, బహుజనులు ఎదుర్కొన్న అంతులేని వివక్షను ఎదురించిన వీరనారి. తెలంగాణ బహుజనుల ఆత్మగౌరవ, సమానత్వ పోరాటాల స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ" అని అభివర్ణించారు. "అరెస్టులు, జైలు జీవితాన్ని అనుభవించినప్పటికీ నిజాం బానిసత్వానికి తలొగ్గకుండా సాగుచేసిన భూమిపై హక్కుల కోసం రైతులతో కలిసి ముందుండి పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని జరుపుకోవడమంటే తెలంగాణ రైతాంగ, బహుజనుల, మహిళల ఆత్మగౌరవ పోరాటాన్ని భావి తరాలకు తెలియజేయడమేనని పేర్కొన్నారు.

# రానున్న 48 గంటలు భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ

**● లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ● అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు. ● పొంగిపోర్లే వాగులు, వంకలను చూడటానికి వెళ్లకూడదు, దాటడానికి ప్రయత్నించకూడదు.. ● అత్యవసర సమయంలో డైల్ - 100 లేదా లోకల్ పోలీసులకు సమాచారం అందించండి: ఎస్పీ పరితోష్ పంకజ్**



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్): సంగారెడ్డి జిల్లా ప్రజల భద్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా నిన్న సాయంకాలం నుండి ఎడతెరిపి లేకుండా కుండపోతాల కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని,పురాతన - శితిలావస్తాలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ సూచించారు. పొంగిపోర్లే వాగులను,వంకలను చూడటానికి వెళ్లకూడదని,దాటాడానికి ప్రయత్నించకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని,చెరువులు కుంటల వద్దకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డులను,బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించడం జరిగింది అత్యవసర సమయంలో డైల్ 100 లేదా సమీప పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు.లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదు.రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదు.వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండరాదు. ఎస్పీ జిల్లా ప్రజలందరికీ సూచనలు చేశారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో ఘనంగా మెగా పేరెంట్స్ లెక్చరర్స్ మీటింగ్








గంగాధర సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధరలో వేడుకగా మెగా పేరెంట్స్ లెక్చరర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అలాగే విద్యార్థుల సంక్షేమం భద్రత కోసం ప్రభుత్వం కల్పిస్తున్నటు వంటి కార్యక్రమాలను వివరించారు. మౌలిక వసతుల కల్పన గురించి తెలియజేశారు. తల్లిదండ్రుల భాగస్వామ్యం వల్ల తల్లిదండ్రులు బోధకుల మధ్య బంధం బలపడుతుందని తెలియజేశారు.కళాశాల అభివృద్ధి కొరకు విలువైన సూచనలు సలహాలను ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క ప్రోగ్రెస్ కార్డు రిపోర్టును తల్లిదండ్రులకు అందజేశారు.ఈ కార్యక్రమంలోఅధ్యాపక, అధ్యాపకేతర బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ విలువలు, స్వావలంబనతో దేశాభివృద్ధి...





కరీంనగర్,సెప్టెంబర్26(వీసీడబ్ల్యూ న్యూస్): రాజ్యాంగ విలువలు, స్వదేశీ, స్వావలంబనతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని గోపు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ సప్తగిరి కాలనీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం హాల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ వందేళ్లుగా రాజ్యాంగ బద్దంగా ఈ దేశ అభ్యున్నతి కొరకు పనిచేస్తుందని చెప్పారు. ఈ దేశ అఖండతకు, వ్యక్తి నిర్మాణానికి, హిందుత్వ పరిరక్షణకు ఆర్ ఎస్ ఎస్ చేపడుతున్న చర్యలు అందరూ స్వాగతించాలని కోరారు. దేశ వ్యాప్తంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆర్ ఎస్ ఎస్ ను ప్రజలకు చేరువ చేసిందని ఆయన చెప్పారు. ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ కరినగర్ విభాగ్ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ గోపు శ్రీనివాస్ రెడ్డి,బస్తీ ప్రముఖ్ మధుసూదన్ రావు, రాజేష్, నగేష్ రెడ్డి మరియు స్వయంసేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...







కరీంనగర్,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్): భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు దూలం కళ్యాణ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తాజా మాజీ మేయర్ సునీల్ రావు, ఓబీసీ నేతలు కరీంనగర్లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం అరాచక పరిపాలనకు వ్యతిరేకంగా తెగించి కొట్లాడిన వీర వనిత చాకలి చిట్యాల ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని, ఆదర్శాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఇట్టి ప్రోగ్రాంలో నగర మాజీ మేయర్ సునీల్ రావు ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు , మాజీ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ ఏన్నం ప్రకాష్, రాపర్తి ప్రసాద్,ప్రవీణ్, కటకం లోకేష్, తొర్తి శ్రీనివాస్, రవీందర్ ఉప్పరపల్లి శ్రీనివాస్, సంపత్ ఈస0పల్లి మహేష్, ముదిగంటి కుమార్, అరవింద్,భరత్ వెంకటసాయి, ప్రవీణ్ ,అనుదీప్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన చల్ల హరిశంకర్



కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 26(పిసి డబ్ల్యూ న్యూస్): భూమి కోసం భూక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్పర్తిని నిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్. 37 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్, 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చెంద్రశేఖర్, 39 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పటేల్ సుధీర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనుమల్ల ఉమశంకర్, సతినేని శ్రీనివాస్, యువ నాయకులు చిలువేరి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు పట్టణంలోని సాకి చెరువు ఆవరణలో ఘనంగా నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్.ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి సమాజంలో ఎప్పటికీ నిలిచిపోతుంది. రైతాంగం, కూలీలు, బలహీన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగాలు స్ఫూర్తిదాయకం. యువతరం ఆమె ఆలోచనలతో ముందుకు సాగితేనే సమాజంలో నిజమైన సమానత్వం, న్యాయం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొని చాకలి ఐలమ్మ జ్ఞాపకాలను స్మరించుకున్నారు.



## నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం

**రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేత**

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ రామచంద్రపురం మండలం భారతి నగర్ మున్సిపల్ పరిధిలో గల బిహెచ్ఇఎల్ టౌన్షిప్ లో నివసిస్తున్న షేక్ ఇబ్రహీం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో షేక్ ఇబ్రహీం కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, శ్రీధర్ చారి, చంద్రశేఖర్,రామిశెట్టి,తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ కూన వేణు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోతెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు అన్నారు.శుక్రవారం ఆమె జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. అయన మాట్లాడుతూ ఈ భూమినాది... పండించిన పంటనాది... తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రెట్కతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ వీరవనితకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం రజక సంఘం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్లను పరిశీలించిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**రానున్న దసరా బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పరిశీలన**

**విద్యుత్ దీపాల ఏర్పాటుకు హామీ ఇచ్చిన మెట్టు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా బతుకమ్మ వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో, సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోనీ పలు బతుకమ్మ ఘాట్లను ఈరోజు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ,బతుకమ్మ పండుగ నాడు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం తన బాధ్యత అని చెప్పారు. ముఖ్యంగా పటాన్చెరు, బండ్లగూడ ప్రాంతాల్లో బతుకమ్మ ఆడే ఆడపడుచులకు అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.బతుకమ్మ ఘాట్ల వద్ద రాత్రివేళ మెరుగైన వెలుతురు కోసం లైటింగ్ ఏర్పాట్లు జి హెచ్ ఎం సి ద్వారా తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. అలాగే ఘాట్ల వద్ద శుభ్రత, నీటి సరఫరా, వంటి సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో శివ కుమార్,వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ ,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ

- బహుజనుల కోసం బంధుకులు పట్టి.. సమానత్వం కోసం పోరాడిన వీరనారి.
- ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం.
- చిట్కుల్‌లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు: నీలం మధు ముదిరాజ్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో గల చిట్కుల్ గ్రామంలోని చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు..

## సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130 జయంతి వేడుకలను ఈరోజు సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం, ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు,ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ ఆస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డియస్పి నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్ఐ. లు రామారావ్, రాజశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ నాగేశ్వర్ రావ్, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

**పటాన్చెరులో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు**

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**దొర పెత్తనం విర్రవీగి పరిపాలిస్తున్న తెలంగాణగడిలపై గళమెత్తి, తెలంగాణ రాష్ట్రంలో భూ పోరాటానికి నాంది పలికి, మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించి మహిళా చైతన్యానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ పేరును హైదరాబాదులోని మహిళా విశ్వవిద్యాలయానికి నామకరణం చేశారని గుర్తు చేశారు. వారి వారసులకు సైతం సమచిత గౌరవం కల్పించారని పేర్కొన్నారు. ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేష్, రజక సంఘం అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు

## అకాల వర్షాలతో జలమయమైన అస్తబలి కాలనీ.

- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- అస్తబలి కాలనీలోకి నీళ్లు రావడంతో ఇబ్బంది పడుతున్న కాలనీ వాసులు.
- ఇళ్లల్లోకి చేరిన వరద నీరు తడిసిన నిత్యవసర వస్తువులు.
- అండర్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పెరిగిన వరద నీరు.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**అకాల వర్షాల వల్ల ఇండ్లలోకి నీళ్లు రావడంతో ఇబ్బంది పడుతున్న కాలనీ ప్రజలు రాత్రి నుండి అకాల వర్షాల వలన ఇళ్లల్లోకి నీళ్లు రావడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్, శ్రీనివాస్ రెడ్డి.అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో అస్తబల్ ప్రాంతంలో నిన్న రాత్రి అకాల వర్షాలు ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం వల్ల నివాసముంటున్న ఇండ్లలోకి నీళ్లు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే పునరావాస కేంద్రం కల్పించాలని అన్నారు. ఇండ్లలోకి నీళ్లు పోవడంతో నిత్యవస వస్తువులు తడిసిపోయాయని ఆయన అన్నారు.ఇండ్లలోకి వర్షపు నీరు రావడంతో తాగడానికి మంచినీళ్లు కూడా తాగలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు.వర్షం వస్తే ఎక్కడ ఉండాలో అని బిక్కు బిక్కు మని అంటున్నారని అన్నారు. అండర్ డ్రైనేజీ అధ్వానంగా ఉండడంతో వర్షపు నీరు ఎక్కడ పోలేని పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. వర్షాల వల్ల ఇబ్బంది పడుతున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచించి పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారికి బెడ్ షీట్స్, దుప్పట్లు, మంచినీరు, మెడిసిన్స్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మంజీరా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అశోకు,శివ,మురళి ఆంజనేయులు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా 130వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని ఐలమ్మ చిత్రాటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాచాకలి ఐలమ్మ తెలంగాణ గర్వకారణం, ఆమె ధైర్యసాహసాలు, నిర్భయ పోరాటం ప్రతి తరానికి ప్రేరణ అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పేర్కొన్నారు. సామాజిక సమానత్వం కోసం, బడుగు వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం ఎప్పటికీ చరిత్రలో నిలుస్తుంది”అని అన్నారు.ఐలమ్మ ధైర్యం, త్యాగం ప్రస్తుత తరానికి ప్రేరణనిస్తుందని చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నర్సింలు, జీవ శ్రీనివాస్,నావజ్ రెడ్డి,గొల్ల ఆంజనేయులు,పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో కార్మికులకు “బోనస్ చట్టం” వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలి

**పాశమైలారంలో సిఐటియు బోనస్ కరపత్రం విడుదల**

**దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలి.**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు “బోనస్ చట్టం” వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో గల పాశమైలారం పారిశ్రామిక వాడలో బోనస్ కరపత్రాన్ని సిఐటియు నాయకులు కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 300 పైగా పరిశ్రమలు ఉన్నాయని వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు.సంవత్సరానికి ఒకసారి కార్మికులకు బోనస్ ఇవ్వాలని 1965 బోనస్ చట్టం ఉందని 2015 లో చట్టం ను అమెండ్మెంట్ చేశారని అన్నారు.కానీ అనేక పరిశ్రమల్లో బోనస్ చట్టం వర్తింప చేయట్లేదని అన్నారు.కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని,దానిని 20 శాతం వరకు కార్మికులకు బోనస్ చెల్లించవచ్చని చట్టం చెపుతున్న కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు.పాశమైలారంలో భారీ మధ్యతర పరిశ్రమలు ఎపిటోరియా(అరబిందో), న్యూ ల్యాండ్, ఎంఎస్ఎన్, మైలాన్, గ్లాండ్ ఫార్మా, ఆల్ఫా, కేజేఎస్,రిజ్ ఇండియా, ఆజాది, ఎంటార్ ఇంజనీరింగ్,సెన్సా కోర్, బ్రిలియంట్ ఒప్తమాస్,అంతేయా ఫార్మా, మొదలగు పరిశ్రమల్లో వందలాది కార్మికులు పనిచేస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కనీస వేతనాలు ఇఎస్ఐ పిఎఫ్ ఓటి డబుల్ గ్రాట్యుటీ, ఈయల్స్ వంటి చట్టపరమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయడం లేదని అన్నారు.1965 బోనస్ చట్టం ప్రకారం కార్మికులకు అందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు బోనస్ చెల్లించాలని, బోనస్ చెల్లించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. కార్మికులంతా ఐక్యంగా పోరాడి బోనస్ సాధించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజు వెంకటేష్ శ్రీనివాస్ దుర్గేష్ నాయుడు పాల్గొన్నారు

## ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం భయం పుట్టించిన వీరవనిత చాకలి ఐలమ్మ: లక్ష్మణ్ బాబు





**ములుగు జిల్లా ,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** రజాకార్ల గుండెల్లో భయం పుట్టించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. దేశ్ ముఖ్ గుండాలను తరిమికొట్టి తన భూములను సాధించుకున్న ఆనాటి ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది అన్నారు. ఐలమ్మ ధైర్యం, తెగువ, స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రిడేషన్లను మరో మూడు నెలలు పొడిగించిన తెలంగాణ ప్రభుత్వం...

**- ఉత్తర్వులు జారీ పౌర సంబంధాల శాఖ...**




**హైదరాబాద్,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):**రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల అక్రిడేషన్ల గడువును పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్రిడేషన్ల గడువును మరో మూడు నెలలు పొడిగించారు. వచ్చే డిసెంబర్ వరకు ఇప్పుడున్న అక్రిడేషన్లు కొనసాగుతాయి. జిల్లా, రాష్ట్రస్థాయి అక్రిడేషన్లకు ప్రభుత్వ పొడగింపు వర్తించనుంది.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 856 కిలోల గంజాయి దగ్ధం





**హన్మకొండ,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు, డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు 3 కోట్ల 63 లక్షల రూపాయల విలువ గల 856 కిలోల ఎండు గంజాయిని హనుమకొండ జిల్లా, అమ్మవారి పేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దగ్ధం (ఇన్సినరేషన్ పద్దతి) చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్ అంకిత్ కుమార్ సంక్వార్, ఐపీఎస్, డీసీపీ ఈస్ట్ జోన్, ఎన్. రవి, అదనపు డీసీపీ (అడ్మిన్), పి. డేవిడ్ రాజు, ఏసీపీ సీసీఆర్బీ, వరంగల్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ

- చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీటౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ మండల యూత్ అధ్యక్షుడు మొర్రిరాజుయాదవ్



**మల్లంపల్లి మండల ప్రతినిధి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ130 వ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది తెలంగాణ ప్రజలకుచాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని బి ఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్ అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరివిముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అనిఅన్నారు మొర్రిరాజుయాదవ్ మాట్లాడుతూ పోరాటాల ద్వారానే ఏదైనా ఏదైనా సాధ్యమని వేట్టిచాకిరికి విముక్తికి చరమగీతంపాడుతూ నైజాంలుకు దొరల దేశ్ముకుల భూస్వాముల విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ మహిళ లోకానికి తెలంగాణ పురిటి గడ్డకే స్ఫూర్తిదాయకంగా చాకలి ఐలమ్మనిలిచింది చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని యువత ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ప్రజల పక్షాన అనునిత్యం కొట్లాడితే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని అనడానికి నిదర్శనమే చాకలి ఐలమ్మ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్. మాజీ వార్డ్ మెంబర్ బొమ్మకంటిరమేష్. యువజన విభాగం జిల్లా అధికార ప్రతినిధి రేనుకుంట్ల సురేష్ మహమ్మద్ చోటు. కట్ల గణపతి. బైకాని సంపత్. వికాస్. మహమ్మద్ యాకుబ్ ఉపేందర్ పార్టీ కార్యకర్తలు యువకులుతదితరులు పాల్గొన్నారు

# మద్యం షాపుల వేలంపాటకు దరఖాస్తులు

- అక్టోబర్ 18 చివరి తేదీ
- ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి
- ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం
- ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :**నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి, చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు. దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణపత్రం జతచేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మంలోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడు ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

**సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ బొల్లు అశోక్ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు**




**తోరూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గోపాలగిరి ప్రాంతంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు పంచివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సంవత్సరాల తరబడి రాస్తారోకోలు చేసినప్పటికీ అధికారుల చుట్టూ తిరిగి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను నిరుపేదలకు ఇవ్వాలని పలుమార్లు కోరినప్పటికీ కూడా వారిలో ఎలాంటి మార్పు రాలేదని పేర్కొన్నారు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని ఎవరు స్పందించకపోవడంతో నేడు ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఒక ప్రకటన ద్వారా తొర్రూర్ మండల కమిటీ సిపిఎం పార్టీ బొల్లు అశోక్ వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలకు డబల్ బెడ్ రూములను అందజేయాలని కోరుతున్నామని అన్నారు.

## గత సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు నగదు అందజేత

**తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రెటరీ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు**






**బెల్లంపల్లి , సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కార్యక్రమంలో పేరెంట్స్, టీచర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ స్వరూప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రెటరీ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డ్ డిప్యూటీ సెక్రెటరీ స్పెషల్ ఆఫీసర్ డి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా ప్రతిరోజు కళాశాలకు హాజరుకావాలని పిలుపు నిచ్చారు. గత సంవత్సరంలో అత్యధిక మార్పులు సాధించడం విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామాలుగా కోఆర్డినేటర్ లు గా నియమిస్తున్నట్టు ప్రకటించారు. తద్వారా విద్యార్థుల ఆదర్శవంతం కళాశాలకు పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థాయికి వెళ్లడానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులే కీలక పాత్ర పోషించాలని అన్నారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు సమాజ పరిజ్ఞానం కూడా విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. నేటి మహిళలలే రేపటి భావిభారత పౌరులుగా అత్యున్నతమ స్థాయికి వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టేలా చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ,అధ్యాపకులు సునీత, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, వెంకన్న, శ్రీనివాస్, సరస్వతి, ఎం సునీత అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయదశమి రోజు ద్రావిడ రాజ్యాల చక్రవర్తి రావణుని దహనాన్ని అడ్డుకుంటాం

- తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక



**బెల్లంపల్లి,సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ద్రావిడ రాజ్యాల చక్రవర్తి రావణాసురుని చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు చిలుక రాజనర్సు, కుంభాల రాజేష్ మాట్లాడుతూ ద్రావిడ రాజ్యాల చక్రవర్తి, బహుజనుల ప్రతినిధి, దశగ్రీవుడు రావణాసురుడుని రావణాసుర వదను బెల్లంపల్లిలో నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దక్షిణ భారతదేశంలో కొన్ని తెగలు, ఆదివాసీ, బహుజన సమాజాలు రావణుని దేవుడిగా పూజిస్తారు. ఆయనను ఒక ప్రభావవంతమైన శాసకునిగా, సాంస్కృతికంగా గొప్పవాటికి ప్రతినిధి అని, ఇప్పటికి రావణుని ప్రతిష్టను దెబ్బతీయడం సరైంది కాదని అన్నారు. విజయదశమి సందర్భంలో రావణదహనం చేయడాన్ని పోలీసులు, ప్రభుత్వం అనుమతించవద్దని కోరారు.రావణాసుర వధను బెల్లంపల్లి పట్టణంలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, ముఖ్య సలహాదారులు ఉండ్రాల్ల మల్లయ్య, మాస మురళి, ఉపాధ్యక్షులు కుష్ణపెల్లి రాజలింగు, ఆకునూరి రాజకుమార్, గోగర్ల శేఖర్, కార్యదర్శులు పట్నం చక్రధర్, అంబాల రాజం, అరెపల్లి భానేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓగా విజయం సాధించిన ముహమ్మద్ రయీసుల్లాకు అభినందనలు

- తన కుమారుడి గొప్ప విజయాన్ని ప్రజాసేవా ప్రయాణంలో కొత్త మైలురాయిగా రిటైర్డ్ ఎస్ఐ ముహమ్మద్ మునీరుల్లా అభివర్ణించారు



**వరంగల్, సెప్టెంబర్ 26.(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రూప్ 1 సర్వీసెస్ కింద అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎంపీడీఓ (మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) పదవికి ఎన్నికైనందుకు వరంగల్‌లోని లేబర్ కాలనీ నివాసి అయిన తన కుమారుడు ముహమ్మద్ రయీసుల్లాను పోలీస్ శాఖ రిటైర్డ్ సబ్-ఇన్‌స్పెక్టర్ ముహమ్మద్ మునీరుల్లా అభినందించారు. ఒక సమగ్ర ప్రకటనలో, ముహమ్మద్ రయీసుల్లా ప్రతిభావంతుడు, ఉత్సాహవంతుడు మరియు దృఢ సంకల్పం కలిగిన యువకుడు అని, అతను తన అసాధారణ సామర్థ్యాలు, అవిశ్రాంత కృషి మరియు అంకితభావం ద్వారా తన కుటుంబానికి మాత్రమే కాకుండా మొత్తం సమాజానికి కూడా ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా నిలుస్తున్నాడని ఆయన అన్నారు. తన కొడుకు కూడా తనలాగే ప్రజాసేవ స్ఫూర్తితో నిండి ఉన్నాడని మరియు తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక అభివృద్ధి మరియు మానవ సేవ రంగంలో ప్రముఖ పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాడని రిటైర్డ్ ఎస్ఐ మునీరుల్లా అన్నారు.ముహమ్మద్ రయీసుల్లా వంటి ధైర్యవంతులైన యువకులు దేశానికి, దేశానికి కొత్త ఆశాకిరణమని మునీరుల్లా అన్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముహమ్మద్ రయీసుల్లాను మరిన్ని విజయాలు మరియు పురోగతులతో ఆశీర్వదించి, ప్రజా సేవా రంగంలో ఉన్నత స్థానాన్ని పొందాలని ఆయన ప్రార్థించారు. ఈ విజయం ఒక వ్యక్తికి లేదా కుటుంబానికి గర్వకారణమే కాకుండా సమాజానికి మరియు సమాజానికి ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం కూడా. ఈ సందర్భంగా, స్నేహితులు మరియు బంధువులు ముహమ్మద్ రయీసుల్లాను అభినందించారు. వారిలో హజ్రత్ హిదాయతుల్లా షా, హజ్రత్ ఒబైదుల్లా షా, వాహి గుల్షన్ సీనియర్ రిపోర్టర్ ఎతెమాద్, ముహమ్మద్ సిరాజుద్దీన్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు, ముహమ్మద్ మునావరుద్దీన్ రిపోర్టర్ 4 టీవీ న్యూస్ వరంగల్, ముహమ్మద్ జావేద్ అన్సారీ రిపోర్టర్, మీర్జా ఫతేహుల్లా బేగ్ రియాజ్ జర్నలిస్ట్, సయ్యద్ ఫైజుల్లా, అమ్జాద్ ఖాన్, అబిద్ ఖాన్, అస్లాం ఖాన్, ముహమ్మద్ వాజిద్ అలీ అలియాస్ బాబా, షేక్ వాహిద్, ముహమ్మద్ బాకీర్ మరియు లేబర్ కాలనీ వరంగల్ నివాసితులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

# మెగా పేరెంట్స్, టీచర్స్‌ల సమావేశం విజయవంతం

**హాజరైన తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు**



**బెల్లంపల్లి , సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఏ. అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఇంటర్మీడియట్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ బోర్డు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల మద్దతు లేనిదే పిల్లల హాజరు 100 శాతం పెరుగదని అధ్యాపకులు తల్లిదండ్రులు సమన్వయంతోటి విద్యార్థుల భవిష్యత్తును మెరూపరుచుకోవాలని సూచించారు. రాబోవు పరీక్షలకు ఇప్పటి నుండే చాలా క్రమశిక్షణతో కళాశాలకు వచ్చి పాఠాలు నేర్చుకొని మార్చిలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ లో వివిధ సెట్స్ కు ప్రిపేర్ అయ్యే విధంగా విద్యార్థులు అంకితభావంతో చదివే ర్యాంకులను సాధించాలని విద్యార్థి, విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ఇంటర్మీడియట్ శాఖను స్వయంగా ముఖ్యమంత్రి గారే నిర్వహిస్తున్నారు కనుక మీకు ఏ నిధులు కావాలన్నా ఇస్తానని హామీ ఇచ్చారని వివరించారు. ఎఫ్ ఆర్ ఎస్ ఎస్ అందరూ ఉపయోగించుకోవాలని తద్వారా అటెండెన్స్ పెరుగుతుందని అధ్యాపకుల, విద్యార్థుల సమయ భావన అర్థమవుతుందని, తద్వారా మంచి క్రమశిక్షణ నెలకొంటుందని సూచించారు. ప్రభుత్వ బాలుర కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చాయని కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అంజయ్య ను, మంచిర్యాల డిఐఓ కటకం అంజయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సోమయ్య, చంద్రయ్య, గురుపాదం, ఉపేందర్, కర్ణ కుమార్ , అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వంలోనే అమరవీరులకు సరైన గౌరవం






● బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు

నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వీరనారి ఐలమ్మకు అవమానం ● ఐలమ్మ జయంతి రోజున మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనకపోవడంపై ఆగ్రహం ● అధికారుల వైఖరిపై విమర్శలు

**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పోరాడి సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వంలో పోరాట యోధులు, అమరవీరులకు విగ్రహాల ఏర్పాటుతో పాటు జయంతి లు, వర్ధంతులను అధికారికంగా, ఘనంగా నిర్వహించామని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంలో పోరాట యోధులు, అమరవీరులకు అవమానాలు జరుగుతున్నాయని బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అన్నారు. సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగరంలో ఆమె విగ్రహం వద్ద నివాళులు అర్పించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను అధికారులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. "కలెక్టర్ వచ్చాకే మీరు దండలు వేయాలి" అంటూ అధికారుల నిరంకుశ వైఖరిపై పగడాల నాగరాజు మండిపడ్డారు. కలెక్టర్ కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు నిర్ణయించి 11 గంటలైనా రాకపోగా, తమను అడ్డుకోవడం బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగమని ఆయన విమర్శించారు. తరువాత బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నేతలు బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, షకినా తదితర నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ సాధించిన తర్వాత బలహీన వర్గాల పోరాటయోధుల జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని గుర్తు చేశారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు మారువలేనివన్నారు. తెలంగాణలో మహావీరులు, వీరవనితల చరిత్రలను వెలికితీసి ప్రతి జిల్లాలో విగ్రహాలను ఏర్పాటుచేసి వారి జయంతులను, వర్ధంతులను ఘనంగా, అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న మహానాయకుడు మా కెసిఆర్ అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న ల విగ్రహాలను ఏర్పాటుచేసిన ఘనత మాదే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వీరనారుల విగ్రహాలకు గౌరవం ఇవ్వకపోవడం వివక్షతకే నిదర్శనమని మండిపడ్డారు. గతంలో పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటైందని, కానీ నేడు ఆ విగ్రహానికి కూడా పూలదండలు వేసే అవకాశం లేకపోవడం బాధాకరమని దుయ్యబట్టారు. "బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన కాంగ్రెస్, ఇప్పుడు రిజర్వేషన్ల పేరిట బీసీలను వంచిస్తోందని విమర్శించారు. ఇకపై బలహీన వర్గాల పోరాటయోధులను అవమానిస్తే జిల్లాలోని బీసీ బిడ్డలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. రేపు తెలంగాణ ఉద్యమ ధీరుడు, 'తెలంగాణ తండ్రి' కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మంత్రులు స్వయంగా నివాళులర్పించి తమ చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, మక్బూల్, భోజట్ల రామ్మోహన్, వీరభద్రం, ఉస్మాన్, కందాల వీరేందర్, నెమలి కిషోర్, ఆసిఫ్, పాలే పొంగు వెంకట్, అఫ్రోజ్, మాధవి, పిట్టల తిరుమల్, ఎడ్లపల్లి నవీన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవన్నపేటలో ఘనంగా జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు






**హన్మకొండ, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ దేవన్నపేట గ్రామం లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ మడలేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు పోలేపల్లి సాంబయ్య మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలేపల్లి రాజు (మైకేల్) మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ నుండి విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటం మరువలేనిదన్నారు. దొరల అరాచకాలకు, రజాకారుల అకృత్యాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ పోరాట యోధురాలని ఆమె ఎంతో మందికి స్ఫూర్తినిచ్చారని అన్నారు. తెలంగాణ తెగువను, పోరాట పటిమను ప్రపంచానికి చాటి చెప్పిన చాకలి ఐలమ్మ ను స్మరించుకొని ఆమె చూపిన బాటలో నడవాలన్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, పార్టీ శ్రేణులు మరియు గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.


# దుర్గమాతకు కాశి పండితులచే మహా హారతి

ఛత్రపతి శివాజి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....









**నర్సంపేట, సెప్టెంబర్ 26, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని ఛత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గమాతకు కాశి పండితులచే మహా హారతి కార్యక్రమం మరియు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు మహా అన్నదానం కార్యక్రమం మరియు రోజు సాయత్రం 6:40 కాశి పండితులచే ఏడు రకాల హరతులు దూప దీప నైవేద్యాలతో ఘనంగా అమ్మవారికి పూజలు జరుగుతున్నాయి. ఇక్కడ అమ్మవారి ని దర్శించుకునే వారికి అనుకున్న కోరికలు తీరుతున్నాయని భక్తులు అంటున్నారు. అలాగే కాశి లో అస్సిగాట్లో ఎలా అయితే మహారధి కార్యక్రమం పూజల నిర్వహిస్తారో అదే విదంగా నర్సంపేట ఛత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో దుర్గ మాత అమ్మవారి కి పూజలు నిర్వహించిస్తున్నరు, ఇక్కడి దుర్గ భవాని అమ్మవారి ని అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారు. అమ్మవారిని దర్శించుకున్న వాళ్ళకి కొంగుబంగారం అయితుందని భక్తుల నమ్మకం. వరంగల్ జిల్లాలోనే నర్సంపేట లోనే కాశి అయ్యగార్లు చేత పూజలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకం: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్)** :వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. సమాజంలోని అసమానత్వాని కి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి, గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే...

● పేద,మధ్యతరగతి ప్రజలకు రైతాంగానికి ఊరట కలిగించేలా జీఎస్టీ పై నరేంద్ర మోది ప్రభుత్వ చారిత్రక నిర్ణయం ● జిఎస్టి తగ్గింపు వల్ల వ్యాపారాలు , కొనుగోళ్లు పెరిగాయి.. ● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...







**హుజురాబాద్, సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):** 'కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడీ జరిగేదని, పన్నులు, ద్రవ్యోల్బణం రెండూ ఆకాశాన్ని తాకేవని, మోది ప్రభుత్వం మాత్రం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుందని, పేద, మధ్యతరగతి ప్రజలకురైతాంగానికి ఊరట కలిగించేలా జీఎస్టీ పై నరేంద్ర మోది ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రోజున హుజురాబాద్ లో స్థానిక ట్రాక్టర్ షోరూమ్ లో శ్రీకాంత్ అనే వినియోదారుడు కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చిన జీఎస్టీ తగ్గింపు వల్ల వ్యాపారాలు, కొనుగోళ్ల పుంజుకున్నాయన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం గూడ్స్ సర్వీస్ టాక్స్ (జీఎస్టీ)ని సులభతరం చేస్తూ, పన్నుల భారాన్ని తగ్గించి పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే అద్భుత నిర్ణయం తీసుకుందన్నారు. జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతోందన్నారు. ముఖ్యంగా దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తూ, పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగాముందుకు కొనసాగుతుందన్నారు. ఇకపై ప్రజలకు తమ రోజువారీ అవసరాల కొనుగోళ్లపై భారీ ఉపశమనం లభిస్తుందని, దీంతో డబ్బు మిగిలి, గృహజీవనం సులభంగా మారనుందన్నారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే జీఎస్టీ తగ్గింపు నిర్ణయం సాధ్యమైందన్నారు. ఈ నిర్ణయం వల్ల వర్తక వ్యాపారులకు కూడా మంచిరోజులుప్రారంభమయ్యాయన్నారు. మోదీ పాలనలో ప్రజలకు అన్ని విధాల ఉపశమనం లభించేలా, సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించి, ముఖ్యంగా వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా జీఎస్టీ పై నిర్ణయాలుతీసుకుందన్నారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, డిజిటల్ సదుపాయాల్లో వేగంగా అభివృద్ధి జరిగేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకొని ముందు కొనసాగుతుందన్నారు. దాని ఫలితాలతో ప్రజల జీవన ప్రమాణాలుమెరుగుపడ్డాయన్నారు. కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని. అటు తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై ట్యాక్స్‌లు విపరీతంగా వేస్తున్నారన్నారు. . విద్యుత్ చార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు, బస్సు చార్జీలు పెంపు ఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగాఆగిపోయింది. పెట్టుబడులు రావడం లేదు, పరిశ్రమలు కుదేలవుతున్నాయి, రైతులు ఉద్యోగులు నిరాశ చెందుతున్నారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు మండల అధ్యక్షులు రాముల కుమార్ బిజెపి సీనియర్ నాయకులు నల్ల సుమన్ నరాల రాజశేఖర్ తిప్పబత్తిని రాజు పారుపల్లి కొండల్ రెడ్డి తూర్పాటి రాజశేఖర్ మహేష్ రావుల పున్నం పోచంపల్లి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మీరే అదృష్టవంతులు కావచ్చు

● ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు విలువైన బహుమతులను ప్రకటించిన వైస్ మరియు ఎండి ● ఒక ప్రకటన ద్వారా వెల్లడించిన తొర్రూర్ డీఎం పద్మావతి.







**తోరూరు ప్రతినిధి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా, సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సెప్టెంబర్ 27 నుండి నవంబర్ 6 వరకు టి జి ఎస్ ఆర్ టి సి బస్సు సెమీ డీలక్స్, రాజధాని, సూపర్ లగ్జరీ, డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా ప్రధమ బహుమతి 25000/- వేలు, ద్వితీయ బహుమతి 15000/-, తృతీయ బహుమతి 10000 /- లక్కీ డ్రా లో వచ్చిన వారి పేర్లు వారికి అందజేయడం పడుతుందని తోరూరు డిఎం తెలిపారు. వరంగల్ రీజనల్ కార్యాలయంలో నవంబర్ 7వ తేదీన లక్కీ డ్రా ను తీస్తారు. పైన తెలిపిన బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణికులు మీరు తీసుకున్న టిక్కెట్ వెనకాల మీ పేరు, సెల్ నెంబర్ రాసి బస్సులలో కానీ బస్టాండ్ లో కానీ ఏర్పాటు చేసిన బాక్సులలో మీ టికెట్లు వేయండి. ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన ప్రయాణికులు ఎవరిని అదృష్టం వరుస్తుందో వేచి చూడాల్సిందే.

# పండుగ అడ్వాన్స్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇవ్వాలినీ వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్



**హన్మకొండ సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యు న్యూస్):** పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఇవ్వాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేస్తూ డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయములో సూపరిండెంట్ అనిల్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ లక్షల రూపాయల జీతం పొందే పర్మినెంట్ కార్మికులకు రూ. 25 వేల దసరా అడ్వాన్స్ ఇస్తున్నప్పుడు, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా కనీసం రూపాయలు రూ.20 వేల దసరా పండుగ అడ్వాన్స్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా పర్మినెంట్ ఉద్యోగులకు అడ్వాన్స్ ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని, వారికి రూ.50 వేలు చెల్లించాలని కోరారు. ప్రతి సంవత్సరం పర్మినెంట్ ఉద్యోగులతో కలిసి శ్రమించి ఎన్ హెచ్ ఎం సంస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విస్మరించడం తగదని పేర్కొన్నారు. వారికి కూడా పండుగ ఉంటుందని ప్రభుత్వం గుర్తించాలని, వారికి కూడా రూపాయలు 20 వేల దసరా అడ్వాన్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం స్కీము లో పనిచేస్తున్న వారందరితో పాటు డైస్, రేడియాలజిస్ట్ వారికి కూడా నూతన జీవో ప్రకారం కాకుండా పాత జీవో ప్రకారము పిఆర్సి కలిపి జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ పటేల్, జిల్లా అధ్యక్షులు జన్ను కోర్నల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు దేవిమాతకుంకుమ పూజలో పాల్గొన్న మహిళ భక్తులు

నవరాత్రి ఉత్సవాల్లో కుంకుమ పూజలు



**తోరూరు ప్రతినిధి, సెప్టెంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని దేవాలయాలలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సారంగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న వాసవి మాత మందిరం ముందు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఉదయం మహిళలచే ప్రత్యేక సామూహిక కుంకుమార్చన లను అర్చకులు కొల్లావజ్జుల రమేష్ శర్మ శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు అమ్మవారికి మహాలక్ష్మి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు చేశారు.ఉదయం అభిషేకాలు తదుపరి సామూహిక కుంకుమ పూజలు ప్రసాద వితరణ సాయంకాలం లలిత సహస్రనామ పారాయణము తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చలువాది సత్య నారాయణ మాట్లాడుతూ నిర్వహించడం జరుగుతుందని బుధవారం రోజున ప్రత్యేకంగా కౌమారి పూజను బాలికలచే ప్రత్యేకంగా అమ్మవారి స్వరూపాలుగా భావించి పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అత్యధిక సంఖ్యలో బాలికలను ఆలయానికి తీసుకువచ్చి ఆ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగేశ్వరరావు కోశాధికారి బోనగిరి శంకర్ సుమారు 15 మంది మహిళలు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పూర్తిచేయాలి

● అసిస్టెంట్ సిటీ ప్లానర్ వసుంధర ● వార్డ్ ఆఫీసర్లతో సమావేశం



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ వసుంధర అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఆదేశాలనుసారం వార్డు ఆఫీసర్లతో సిటీ ప్లానర్ వసుంధర శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయడం కోసం వార్డ్ ఆఫీసర్లకు ప్రత్యేక లాగిన్‌లు కేటాయించగా, ఎల్ 1 లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి, వాటిని ఎలా అప్రూవ్ చేయాలనే అంశంపై ఆమె పూర్తి అవగాహన కల్పించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వార్డ్ ఆఫీసర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ది

# జయన్న ఫౌండేషన్ ఆతిథ్యం: ఎమ్మెల్సీ వెంకట్‌కు సింగాపూర్ గ్రామంలో ఘన స్వాగతం...






**హుజరాబాద్,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):** నియోజకవర్గ పర్యటనలో భాగంగా హుజరాబాద్ మండలం సింగాపూర్ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్సీ వెంకట్ కి జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ముందుండి ఎమ్మెల్సీకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా, ఫౌండేషన్ సభ్యులు ఎమ్మెల్సీ వెంకట్‌ను శాలువాతో సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఊరు పొలిమేరలో భారీగా బాణాసంచా కాల్చి సందడి చేశారు.అనంతరం, ఎమ్మెల్సీ వెంకట్, గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి కలిసి గ్రామంలో కొలువుదీరిన దుర్గామాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా, గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సర్గం వేణు కుమార్ ఇంట ఇటీవల కుమారుడు జన్మించడంతో, ఎమ్మెల్సీ వెంకట్, జయన్న ఫౌండేషన్ చైర్మన్ సరిత జయపాల్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి చేసిన ఈ ఆతిథ్యం, సన్మానం గ్రామంలో చర్చనీయాంశమైంది. ఈ కార్యక్రమం నియోజకవర్గంలో నాయకుల మధ్య ఉన్న సమన్వయాన్ని, పరస్పర గౌరవాన్ని స్పష్టం చేసిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి**

**ప్రైవేట్ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులైన ప్రైవేటు వైద్యశాల నిర్వాహకులు, సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి బాయి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం ఆఫీసర్, అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ వెంకటరమణలతో కలసి ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ నర్సింగ్ హోంను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్పిటల్లో వున్న అవుట్ పేషెంట్ విభాగం, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో వున్న పేషంట్లను పలకరించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ.. ఆసుపత్రిలో అందించే వైద్యసేవల ధరల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. ఇప్పుడు వున్న వైద్యులు, సిబ్బంది వివరాలు రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన వివరాలతో సరిపోయాయా అని అన్నింటినీ పరిశీలించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలను పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేట్ ఆసువత్రి బాధ్యులు, వైద్యులను హెచ్చరించారు.

# అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఎంపికైన తోట సోని



**హనుమకొండ, సెప్టెంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రూప్-1లో ఎంపికైన తోట సోని అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా ఎంపికయ్యారు. హనుమకొండ టైలర్స్ స్ట్రీట్ కు చెందిన తోట దామోదర్-జ్యోతి దంపతుల కుమార్తె తోట సోని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్ లోని శిల్పారామంలో నియామక పత్రం అందుకోనున్నారు. తల్లి తండుల ప్రోద్బలంతో ప్రతిష్టాత్మకమైన జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీలో పీజీ పూర్తి చేసి సివిల్స్ తో పాటు టీజీపీఎస్సీ గ్రూప్ కు ప్రిపేర్ అయ్యింది. ఈ క్రమంలో గ్రూప్-4 లో ప్రస్తుతం ఎంపీజే శాయంపేటసో జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తున్నది. అలాగే గ్రూప్-2లో కూడా ఉద్యోగానికి సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరిగింది. ప్రస్తుతం గ్రూలో -1 లో ఎంపిక అయ్యింది. కాగా గ్రూప్, అఫీసర్ గా ఎంపిక అయిన తోట సోనిని పలువురు సన్మానించారు. తోట సోని మాట్లాడుతూ భవిష్యత్తులో యూపీ ఎస్సీ ద్వారా ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యం అని తెలిపారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ ఉత్సవాలు...



**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 26(పిసి డబ్ల్యూ న్యూస్):** దుర్గాదేవి నవరాత్రోత్సవాల సందర్భంగా రాంనగర్ లోని సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఛాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ఉత్సవాలు జరిగాయి, ఈ ఉత్సవాల్లో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్,మాజీ కార్పోరేటర్ మల్లికార్జున రాజేందర్, ఛాలెంజ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం మంజూరుకు క్రీడా మంత్రి హామీ...



**మానకొండూర్,సెప్టెంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర క్రీడలు, యువజన శాఖామాత్యులు వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో నియోజకవర్గంలో క్రీడాభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గానికి మినీ స్టేడియం ఏర్పాటుతోపాటు ఫిషరీస్ రీప్రొడక్టివ్ సెంటర్, సెట్ విన్ ట్రైనింగ్ సెంటర్ మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరగా, మంత్రి శ్రీహరి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నియోజకవర్గంలో క్రీడలకు సంబంధించి సదుపాయాల కల్పన, క్రీడా సామాగ్రి సమకూర్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం ప్రకటిస్తూ మంత్రి వాకిటి శ్రీహరి కి మానకొండూర్ నియోజకవర్గం ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

